నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వికారాబాద్

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES



# హరీశ్వర్‌రెడ్డికి ఘన నివాళి

సెంటర్ స్ప్రెడ్‌లో..

బీఆర్‌ఎస్ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ద్వాదశ దినకర్మ పరిగిలో మంగళవారం జరిగింది. మంత్రులు మహేందర్‌రెడ్డి, సబితా రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీలు జి.రంజిత్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలె యాదయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళుల ర్పించారు. హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డిలను పరామర్శించారు.

– పరిగి, అక్టోబర్ 3

7



# ఆడబిడ్డలు.. మెచ్చేలా.. నచ్చేలా..

విభిన్న డిజైన్లలో రూపుదిద్దుకున్న 'బతుకమ్మ' చీరలు

- ప్రతి ఏడాది ఆడబిడ్డలకు దసరా కానుకగా చీరలను అందజేస్తున్న ప్రభుత్వం
- జిల్లాలో 2.75 లక్షల మంది అర్హులైన మహిళలుండగా, ఇప్పటి వరకు జిల్లాకు చేరుకున్న 1.62 లక్షల చీరలు
- ఆయా మండలాలకు చీరలను తరలించిన జిల్లా యంత్రాంగం
- ఒకట్రెండు రోజుల్లో బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు
- నాణ్యతతో కూడిన సిరిసిల్ల, పోచంపల్లి చేనేత చీరలు తయారీ

8



తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. ఈ పూల జాతరను ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకొవాలన్న సదుద్దేశంతో రాష్ట్ర సర్కార్ ప్రతి ఏడాది చీరలను కానుకలుగా ఇచ్చి వారిలో ఆనందాన్ని నింపుతున్నది. ఈ ఏడాది బతుకమ్మ చీరలు విభిన్నమైన 250 డిజైన్లతో అద్భు తంగా రూపుదిద్దుకుకోగా, ఇప్పటికే పౌరసరఫరాల శాఖ గోడౌన్ల నుంచి మండలాలు, మున్సిపాలిటీలకు చేరాయి. ఒకట్రెండు రోజుల్లో రేషన్ దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. రకరకాల రంగులతో అందంగా, నాణ్యతగా సిరిసిల్ల కార్మికులతో నేసిన చీరలు ఆడబిడ్డలు నచ్చేలా.. మెచ్చేలా ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 2.75 లక్షల మంది అర్హులైన మహిళలుండగా, ఇప్పటి వరకు 1.62 లక్షల చీరలు జిల్లాకు చేరాయి. ఒకట్రెండు రోజుల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు జిల్లాయంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. పోచంపల్లి, సిరిసిల్ల ప్రాంతాల్లో తయారు చేసిన బతుకమ్మ చీరలు జిల్లాకు వచ్చాయి. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకూ రేషన్ దుకాణాల ద్వారా చీరలను అందజేయనున్నారు.

– వికారాబాద్, అక్టోబర్ 3
(నమస్తే తెలంగాణ)



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ పక్కా

- ప్రతిపక్షాలకు మరోసారి నిరాశ తప్పదు
- అమలుకు సాధ్యంకాని హామీలిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- అభివృద్ధి, సంక్షేమం వైపే ప్రజలు
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- కొడంగల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



రుద్రారంలో మంత్రి మహేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# కేటీఆర్ సభకు విస్తృత ఏర్పాట్లు

- రేపు వికారాబాద్‌కు మంత్రి కేటీఆర్ రాక
- రూ.180 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో బహిరంగ సభ
- సభకు భారీగా హాజరుకానున్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు
- సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్, కలెక్టర్ నారాయణరెడ్డి

8



నూతన బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్, జిల్లా కలెక్టర్, ఎస్పీలు